Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com


హంస వాహనంపై సిరులతల్లి

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 154 | బుధవారం 19 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

# పుట్టపర్తిలో దివ్యదినం







- శ్రీ సత్యసాయి రథోత్సవంతో శతజయంతి మహోత్స వాలకు అపూర్వ వైభవం
- భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో అద్భుత ఘట్టం

పుట్టపర్తి, సూర్య వాస్తవం: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి మహోత్సవాల సందర్భంగా మొట్టమొదటి "శ్రీ సత్యసాయి రథోత్సవం" పుట్టపర్తిలో అపూర్వ ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించారు, ఈ మహోత్సవానికి భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు విచ్చేసి దివ్యానుభూతిని పంచుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి అనగని

- మిగతా 2లో..



## నేడు సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాలకు

# ప్రధాని నరేంద్ర మోదీ

- కోయంబత్తూరులో దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సుకు శ్రీకారం
- 9 కోట్ల రైతులకు రూ.18,000 కోట్లు పంపిణీ
- స్మారక నాణెం-స్టాంపుల విడుదల



- మిగతా 2లో..

# పట్టపర్తికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, సూర్య వాస్తవం:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా నూరువ శత జయంతి ఉత్సవాలలో ప్రధాని మోడీ తో పాటు పాల్గొనేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బాబు కు పుట్టపర్తి విమానాశ్రయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్

- మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# శ్రీవారి దర్శనంలో సామాన్య భక్తులకే ప్రాధాన్యత

## - పాలకమండలి సమావేశంలో నిర్ణయం

**తిరుమల, సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షులు బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధ్యక్షతన తిరుమలలోని అన్నమయ్య భవన్లో మంగళవారం టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ పాలకమండలి సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30, 2025 నుంచి జనవరి 8, 2026 వరకు సీఎం ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. పది రోజులలో 182 గంటలు దర్శనం సమయం ఉంటుందన్నారు. అందులో 164 గంటల సమయం సామాన్య భక్తులకు మాత్రమే కల్పిస్తామన్నారు. మొదటి మూడు రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు, జనవరి 2వ తేది నుండి 8వ తేది వరకు రోజుకు 15వేల రూ.300 దర్శన టిక్కెట్లు, 1000 శ్రీవాణి దర్శన టికెట్లు రెగ్యూలర్ పద్ధతిలో కేటాయింపు ఉంటుందన్నారు. మొదటి మూడు రోజులకు ఈ-డిప్ ద్వారా కేటాయింపు ఉంటుందన్నారు.



నవంబర్ 27 నుండి డిసెంబర్ 01 వ తేది వరకు దర్శన టోకెన్ల రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పిస్తామన్నారు. డిసెంబర్ 2న డిప్ ద్వారా ఎంపికైన వారికి టోకెన్లు కేటాయింపు, టీటీడీ వెబ్ సైట్, యాప్, వాట్సాప్ ద్వారా పారదర్శకంగా టోకెన్ల జారీకి రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటుందన్నారు. ఆన్ లైన్ లో ముందు

- మిగతా 2లో..

# పుట్టపర్తిలో దివ్యదినం

(మొదటిపేజీ తరువాయి)
సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఎస్. సవిత, ఎమ్మెల్యేలైన పల్లె సింధూరారెడ్డి (పుట్టపర్తి), పరిటాల సునీత (రాప్తాడు) తదితరులు విశేషంగా పాల్గొన్నారు. విశిష్ట అతిధులకు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్.జె. రత్నాకర్ సాదర స్వాగతం పలికారు.

### 1,100 దంపతుల భక్తిశ్రద్ధతో శ్రీ సాయి సత్యనారాయణ వ్రతం

సాయి కుల్వంత్ హాల్‌లో 1,100 దంపతులు అత్యంత భక్తిసమేతంగా శ్రీ సాయి సత్యనారాయణ వ్రతం ఆచరించారు. వేదఘోషల మధ్య సాగిన ఈ పవిత్ర వ్రతం ప్రశాంతి నిలయం పరిసరాలను ఆధ్యాత్మిక ప్రభతో నింపింది,ప్రథమ రజత శ్రీ సత్యసాయి రథానికి శుభారంభ పూజ. కొత్తగా నిర్మించిన రజత శ్రీ సత్యసాయి రథం కు ప్రత్యేక పూజ నిర్వహించబడింది. ఈ పూజను ఆర్.జె. రత్నాకర్, హిమవాహిని రత్నాకర్ దంపతులు సమర్పణభావంతో నిర్వహించారు. రథోత్సవం ఆరంభానికి దివ్యాశీస్సులు అందించిన ఈ క్షణం శతజయంతి ఉత్సవాలకు చరిత్రలో నిలిచే మహిమాన్విత ఘట్టంగా నిలిచింది. భారతదేశం సహా విదేశాల నుండి వచ్చిన వేలాది భక్తులు ఈ పవిత్ర కార్యక్రమాలకు సాక్ష్యులై, పుట్టపర్తి అంతా భక్తి, ఆనందం, పులకరింతలతో నిండిపోయింది, 'సురాంజలి అబ్బీ వి అంతరా నంది గానసేవ అలరించింది. సాయి కుల్వంత్ హాల్, ప్రసాంతినిలయం,వేదపారాయణం అనంతరం ప్రముఖ సంగీత విద్వాంసులు అబ్బీ వి మరియు అంతరా నంది సమర్పించిన ""సురాంజలి"" కార్యక్రమం భక్తిలోకాన్ని మంత్రముగ్ధులను చేసింది. వారి గానసేవ 'సత్యం శివం సుందరం' తో ప్రారంభమై, 'ఎక రాధా ఎక మీరా', అన్నమాచార్య కీర్తన- 'బ్రహ్మమొక్కటే', పాండురంగ భజనల వరకు భక్తిసౌరభాన్ని పరివ్యాప్తం చేసింది.స్వర, భావ, భక్తి సమన్వయంగా మిళితమైన ఈ సంగీతార్చన భగవాన్‌పై లోతైన స్మరణను కలిగించింది.

## నేడు సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాలకు ప్రధాని నరేంద్ర మోదీ

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, సూర్య వాస్తవం:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 19న ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడులలో పర్యటించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మరియు కోయంబత్తూరులో పలు ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొననున్న ప్రధాని ఉదయం 10 గంటల ప్రాంతంలో ప్రధాని పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పవిత్ర మందిరం మరియు మహాసమాధిని సందర్శించి నివాళులు అర్పిస్తారు. తర్వాత ఉదయం 10:30 గంటలకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొని, ఆయన జీవితం, బోధనలు మరియు శాశ్వత వారసత్వాన్ని స్మరించేందుకు రూపొందించిన స్మారక నాణెం మరియు తపాలా స్టాంపుల సమితిని విడుదల చేస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగించ నున్నారు,కోయంబత్తూరులో దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సు తో పాటుపుట్టపర్తి లో కార్యక్రమాలు ముగిసిన అనంతరం ప్రధానమంత్రి తమిళనాడులోని కోయంబత్తూరుకు చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం 1:30 గంటలకు నిర్వహించే దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సును ఆయన అధికారికంగా ప్రారంభిస్తారు. ఈ వేదికపై ప్రధానమంత్రి పి ఎం కిసాన్ యోజన 21వ విడతను విడుదల చేస్తారు, దీని ద్వారా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు రు.18,000 కోట్లకు పైగా నిధులు పంపిణీ చేయబడతాయన్నారు,ఈ సందర్భంగా కూడా ప్రధానమంత్రి రైతులను ఉద్దేశించి ప్రసంగించ నున్నారు.సదస్సు లక్ష్యం- సహజ వ్యవసాయం ప్రోత్సాహం 2025 నవంబర్ 19 నుండి 21 వరకు కొనసాగే ఈ సదస్సును తమిళనాడు సహజ వ్యవసాయ వాటాదారుల వేదిక నిర్వహిస్తోందన్నారు.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి ఘన స్వాగతం

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, సూర్య వాస్తవం:**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలలో పాల్గొనడానికి మంగళవారం పుట్టపర్తికి విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు,మాజీ ఉపరాష్ట్రపతి వర్యులకు ఆత్మీయ స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీతమ్మ, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, ఇతర ఉన్నతాధి కారులు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు, స్వాగతం పలికిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆత్మీయంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పలకరించారు.

### బాబా మహా సమాధిని దర్శించుకున్న మాజీ ఉపరాష్ట్రపతి

పుట్టపర్తి ప్రశాంతి నిలయం.. సాయి కుల్వంత్ హాలులో భగవాన్ శ్రీ సత్యసాయి మహాసమాధిని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు సహచర మంత్రులు సవితమ్మ , సత్యకుమార్ యాదవ్, జిల్లా శాసనసభ్యులతో కలిసి దర్శించుకున్నారు, అనంతరం ప్రశాంతి నిలయంలో జరిగిన రథోత్సవ కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనంలో సామాన్య భక్తులకే ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)
బుక్ చేసుకున్న వారికి ముందు ప్రాతిపదికన టోకెన్లు కేటాయింపు, జనవరి 6,7,8 తేదిల్లో తిరుమల, తిరుపతి స్థానికులకు రోజుకు 5వేల టోకెన్లు కేటాయింపు ఉంటుందన్నారు. ఏడు రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. స్వయంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే దర్శనం ఉంటుందన్నారు. ఏడు రోజులు సర్వ దర్శనానికి నేరుగా క్యూలైన్ లో వచ్చే భక్తులకు వైకుంఠ ద్వార దర్శనమన్నారు. హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్తృతం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. వచ్చే వేసవిలో తెలుగు రాష్ట్రాలలో 8,9,10 తరగతి విద్యార్థులకు "సద్గమయ" అను కార్యక్రమం ద్వారా నైతిక విలువలు, మానవీయ ధర్మాలు, వ్యక్తిత్వ నిర్మాణానికై శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు నిర్ణయం చేపట్టారు.తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనకు రిజిస్టర్ అయిన 7856 భజన బృందాలు నైపుణ్యాన్ని పరిశీలించి జిల్లాస్థాయిలో భజన ప్రదర్శనలను ఏర్పాటు చేసి వాటిని



క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు జానకిదేవి, మహేందర్ రెడ్డి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు. స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో 236 స్టాఫ్ నర్సులు, 20 పారా మెడికల్ సిబ్బంది, 48 అడ్మినిస్ట్రేటివ్ పోస్టుల భర్తీకి గవర్నింగ్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిలో ఈ పోస్టులను భర్తీ చేసేందుకు నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సదాశివరావు, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపర్తికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)
అనగానీ సత్యప్రసాద్ , సత్య కుమార్ ఎస్ సవితమ్మ, బిజెపి నాయకులు కేంద్ర నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ సోమగుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షులు జిఎం శేఖర్, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప తో పాటు జనసేన నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ బాబు కు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. అంతకు ముందు ప్రపంచ క్రికెట్ స్టార్ సచిన్ టెండూల్కర్ కు పుట్టపర్తి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు,రాత్రికి పుట్టపర్తిలోనే బస చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబు,మంత్రులు, ఎమ్మెల్యేలు, నేడు బుధ వారం శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు పయ్యావుల కేశవ్ ,అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ , సవిత, ఇతర మంత్రులు ,ఎమ్మెల్యే లు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, ఆమిలీనేని సురేంద్రబాబు ,నెహ్రూ





యువ కేంద్ర కోఆర్డినేటర్ సోమగుట్ల విష్ణువర్ధన్ రెడ్డి ,ఎంపీ లు పార్థసారథి , అంబికా లక్ష్మీనారాయణ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ,ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకట ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, కందికుంట వెంకట ప్రసాద్,ఎంఎస్ రాజు ,బండారు శ్రావణి ,ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ , ఎస్పి సతీష్ కుమార్ , ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , ఉమ్మడి జిల్లాల టిడిపి అధ్యక్షులు అంజినప్ప వెంకటశివ యాదవ్ , బిజెపి , జనసేన ,టీడీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఇతర ప్రముఖులు,దీంతో జిల్లా పోలీసు అధికారులు భారీ బందోబస్తు నిర్వహించారు, శత జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ భారీ ఏర్పాట్లు నిర్వహించారు.

# ఆమె ఇం'ధైర్యమ్మ'..!

**నేడు భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా**

జాతిని ఒక్క తాటిపై
నడిపిన ధీరవనిత..
ప్రపంచ దేశాలకే
నాయకత్వం వహించిన
ఉక్కు మహిళ..
నెహ్రూ వారసురాలిగా
రాజకీయ అరంగేట్రం..
బిగిసిన మహామహుల
కుయుక్తుల చట్రం..
పురుషాధిక్యతను తోసిరాజంటూ
ఆమె సాగించిన ప్రస్థానం



ఓ చరిత్ర...
ఆధునిక భారతాన
ఆమె ఉనికి సరికొత్త చరిత్ర..!
ఇందిర ఈజ్ ఇండియా..

ఎందరికో ఆమె పేరంటేనే
ఓ చిత్రమైన మేనియా..
చట్టసభల్లో ఆమె ప్రసంగాలకు
అప్పుడప్పుడూ విపక్షాలు సైతం
తాలియా..
అలా చెక్కు చెదరని చరిష్మాతో
ఏలలేదా దునియా..

ఆమె గళం మధురం
రూపం సమ్మోహనం
అంతుచిక్కని అంతరంగం
మాట తూటా
అంతకంటే తీవ్రంగా పేలే
రెండో బేటా..
భారతంలో విఫలమైన సంజయ
రాయబారం
కొడుకు సంజయుడే
రాజకీయంలో ఇందిరకు
మోయలేని భారం..
ఒక్క చిన్న షాక్ తో
దేశానికి యమర్జెన్సీ షేక్...
అప్పుడే అయ్యాడు
ఈ పిల్ల గాంధీ
పెద్ద ఖల్నాయక్..!

మనిషిని నచ్చితే అందలం..
వైఖరి రుచించకపోతే పాతాళం
చుట్టూ భజన మేళం..
ఆ క్షణానే అనుకూలంగా
మాటాడే ఆమె గళం..
తేడా వస్తే మరుక్షణమే
కక్కేది గరళం..!

దేశంలో సంస్కరణలకు సూత్రధారి..
చిన్న కొడుకు ఆగడాల
అదుపులో గాంధారి..
ఢిల్లీకి రాణి
కోడలిని సాధించడంలో మాత్రం
సాధా"రణ" గృహిణి..
అత్తా నువ్వు యురేకా
అనలేదని మనేకా
ఆమెని ఆడేసింది షకామికా..
ఆమె ఉద్వాసనకు పావులు కదిపేసింది
చకాచకా..!

ఇండియాకి
ఆమె ప్రియనాయకి
చాలామందికి ప్రతినాయకి..
తండ్రికి ప్రియదర్శిని..

కొడుకులకు పట్టం కట్టేందుకు
తపించిన ప్రియజనని..
తండ్రి నుంచి వారసత్వంగా పదవిని..
పటిమని..
పోరాటాన్ని..పాటవాన్ని..
పొందిన దిగ్గజ వనిత..
ఎందరికో రక్షణ కల్పించి
ఇంకెందరికో శిక్షలు విధించి
ఎన్నో కక్షలు సాధించిన
మహానాయకురాలు
అంగరక్షకుల వేటుకే
బలైన దుఖాంతం..
ఆధునిక భారత ఇతిహాసంలో
అత్యంత విషాద ఉదంతం..!

Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in



# మాదిగలపై అగ్రకులాల దాడిని ఖండించండి

## • జిల్లా అధ్యక్షుడు కోయిలదిన్నె చలపతి, ఉపాధ్యక్షుడు సుధాకర్

**పామిడి – సూర్యవాస్తవం, నవంబర్ 18:** అనంతపురం జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం.రమేష్ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కార్యాలయం ఆఫీసులో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో మాదిగలపై అగ్రకులాల వారు దాడిని ప్రతిఘటిస్తూ ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో మాదిగలపై ఆధిపత్య వర్గాల వారు దాడి చేసి తీవ్రంగా కొట్టడం మాదిగల ను హతమార్చడానికి ప్రయత్నించండి దారుణమైన చర్య ఈ చర్యను మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఖండిస్తున్నాం. మాదిగలపై దాడి చేసిన అగ్రకులాల వారి పై సెక్షన్ 109 బి,ఎన్,ఎస్ కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపాలి దాడికి గురైన బాధితులపై నమోదు చేసిన అక్రమ ఎఫ్ఐఆర్ నెంబర్ 230/2025 కేసు ఎత్తివేసి బాధితులకు అన్ని విధాలుగా న్యాయం చేయలని మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో మాదిగ కులానికి చెందిన మాదిగ ఏసుదాసు కుటుంబ సభ్యులపై అత్యంత పాశవికంగా రాడ్లు, కర్రలు, వేటకొడవళ్లతో అగ్రవర్ణాలవారు దాడి చేసి వారిని మట్టుబెట్టడానికి ప్రయత్నించడం జరిగింది. కానీ పోలీసులు హత్యాయత్నం కేసు 109 కేసును నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. అలాగే ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి





అన్నివిధాలా నష్టపోయిన బాధితులకు అండగా నిలబడి న్యాయం చేయవలసిన పోలీసు వారు ఈ ఘటనలో ముద్దాయిలైన అగ్రవర్ణాల వారికి కొమ్ము కాస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్నారు. ఈ విషయాన్ని రెండు రోజులక్రితం బాధితులను పరామర్శించడానికి ప్రకాశం జిల్లా వెళ్లిన రాష్ట్ర అధ్యక్షులు బుంగసంజయ్ మాదిగ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ టీమ్ గ్రహించి ఈరోజు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె. ఎస్ జవహర్ గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ప్రకాశం జిల్లా ఎస్పీ కి ఫోన్ చేసి ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ విషయం పై సత్వరమే చర్యలు తీసుకొని అగ్రకులాల వారిని అరెస్టు చేయకపోతే మా రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గార్ల ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయడానికి మాదిగ ఎసుదాసు కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటానికి మేము సిద్ధమే అంటూ తెలియజేశారు . రాష్ట్ర కమిటీ చలో ప్రకాశం జిల్లా పిలుపునిస్తే కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనంతపురం జిల్లా అధ్యక్షుడు కోయిలదిన్నె చలపతి ఉపచ్నడు సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదరి రాజశేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్. రామన్న పాల్గొన్నారు.

### మూడు మండలాల్లోని అన్ని చెరువులను

# వెలిగల్లు ప్రాజెక్టు నీటితో నింపుతాం

## • కుడి ఎడమ కాలువలకు మరమ్మతులు చేయించి నీరు నింపుదాం
## • మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, నవంబర్ 18:** రాయచోటి తాలూక పరిధిలోని లక్కిరెడ్డిపల్లి రామాపురం గాలివీడు మండలాలలోని అన్ని చెరువులకు వెలుగల్లు ప్రాజెక్టు నీరు నింపుతామని అంతేకాకుండా కుడి ఎడమ కాలవలను మరమతులు చేయించి దూరంగా ఉన్న చెరువులకు కూడా నీరు నింపుతామని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దొరి చెరువులో జల హారతి పూజలు నిర్వహించి గంగకు హారతులు పట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో పెద్ద తుఫాను వచ్చిన మనకు వర్షం శాతం తక్కువ అయిందని వర్షంతో చెరువులు నిండలేదని వెలిగల్లు ప్రాజెక్టు నీరు ఆగస్టు 3 వ తేదీన రామాపురం లక్కిరెడ్డిపల్లి గాలివీడు మండలాల కుడి కాలవ ద్వారా నీరు వదిలామని దీంతో ఇప్పటికీ మూడు మండలాల్లో 69 చెరువులు నిండి జలకళలాడుతున్నాయని ఆయన అన్నారు. మొత్తం ప్రాజెక్టులో 4.6 క్యూసెక్కుల నీరు ఉండగా ప్రస్తుతం ఒక టీఎంసీ నీళ్లు వదిలామని ఇప్పటికే మూడు మండలాలను పెద్ద చెరువులన్నీ జల కళలాడుతున్నాయని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురవక రైతు ఒక్క పంట కూడా సాగు చేయలేదని రబీ సీజన్ కు వెలిగల్లు కుడి కాల ద్వారా నీరు విడుదల చేశామని అన్ని చెరువులు నీరు నింపావని ఇంకా రెండు నెలల పాటు మారుమూల ప్రాంతాలలో ఉన్న చెరువులు కూడా నీరు నింపుతామన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని చెరువులకు వెలుగళ్ల ప్రాజెక్టు నీరు అందిస్తామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కుడి ఎడమ కాలువ పిల్లకాలవలు మరమ్మతులు చేయించి వెలుగులు ప్రాజెక్టు నీరు 24 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు.

**15 లక్షల రూపాయలతో హాస్పిటల్ రోడ్డు ప్రారంభించిన మంత్రి :** లక్కిరెడ్డిపల్లి లోని కమ్యూనిటీ ఆసుపత్రి రోడ్డు మంగళవారం మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 15,00,000 రూపాయలతో సిమెంట్ రోడ్డును ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా ప్రధాన రహదారి నుంచి హాస్పిటల్ కి వెళ్లాలంటే ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని దీంతో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొండూరు వెంకటరామరాజు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఈ మేరకు మంత్రి సిమెంట్ రోడ్డును ప్రారంభించి నెలలోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగోళ్ల రెడ్డయ్య యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, బిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి,

టిడిపి బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు దిన్నెపాడు శ్రీనివాసులు, దిన్నెపాడు రవిరాజు, మాజీ కో ఆప్షన్ నెంబర్ అజంతుల్లా, టిడిపి సీనియర్ నాయకుడు సిద్ధ వెంకటరామిరెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర సాధికార సమితి సభ్యులు మండ్ల రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, వెలిగిల్లు ప్రాజెక్టు ఈ భరత్ కుమార్ రెడ్డి, డిఇ రమణయ్య, మైనర్ ఇరిగేషన్ జేఈ భాష, బదుగు వాసుదేవుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం

# కార్యదర్శిగా పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నియామకం

**గాండ్లపెంట – సూర్య వాస్తవం, నవంబర్ 18:** గాండ్లపెంట మండలం వైఎస్ఆర్సిపి మండల మాజీ కన్వీనర్ అయినటువంటి పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పంచాయతీరాజ్ రాష్ట్ర విభాగం కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చినటువంటి గౌరవనీయులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ



సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల ఆఫీస్ నందు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షుడు సూర్య శేఖర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహులు, భాస్కర్ రెడ్డి, పామిడి బాలు, మైనుద్దీన్, శంకర్ నాయుడు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### మాటిచ్చాడంటే ...

# చేస్తాడు అంతే...!

- ఎస్ఐ చర్చి, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ రోడ్డు సమస్య పరిష్కార దిశగా చర్యలు
- మాట నిలబెట్టుకున్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి – సూర్య వాస్తవం, నవంబర్ 18:** పామిడిలో చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురైన సిఎస్ఐ చర్చి, ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌కు వెళ్లే రోడ్డును పునరుద్ధరించేందుకు పామిడి ఇన్‌చార్జ్ ఈశ్వర్ ముందడుగు వేశారు. రోడ్డు అధ్వాన స్థితిని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు పామిడి ఇన్‌చార్జ్ ఈశ్వర్ ఆదేశాలతో రోడ్డుకు గరుసు తొలి పనులు ప్రారంభమయ్యాయి. గుత్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొట్టం మాలిక్ ప్రత్యక్ష పర్యవేక్షణలో గరుసు తోలియడం చేపట్టడం జరిగింది. రోడ్డు మరమ్మతులు ప్రారంభమైన నేపథ్యంలో సిఎస్ఐ చర్చి సభ్యులు, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఇన్‌చార్జ్ ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పంట మార్పిడి వలన భూమి సారవంతం పెరుగుతుంది

- జేడీఏ శివనారాయణ



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, నవంబర్ 18:** పంట మార్పిడి వలన భూమి సారవంతం పెరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ పేర్కొన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం దిన్నెపాడు గ్రామంలో వేరుశనగ, కంది, ఉలవ పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట మార్పిడి వలన క్రాప్ రొటేషన్ నేలలోని పోషకాలు సముతుల్యం కావడం ఏ పంట సాగుచేసిన వ్యాధులు ఆశించకుండా ఉంటాయన్నారు. అంతే కాకుండా దిగుబడులు పెరిగి పంట నాణ్యత వస్తుందన్నారు. జిల్లాలో ఈ రబీ సీజన్లో చాలామంది ఉలవలు ఎక్కువ సాగు చేశారని పంట మాత్రం ఆశాజనకంగా ఉందన్నారు. వాతావరణానికి అనుకూలంగా నువ్వులు రకాలు వంటి పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం మండలంలో ప్రతి చెరువులో నీరు అందుబాటులో ఉందని రబీలో వేరుశనగతో పాటు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవచ్చున్నారు. ఏ పంట సాగు చేసిన రైతులు శాస్త్రీయంగా ఎరువులు వాడాలన్నారు. ఎక్కువగా ప్రకృతి ఎరువులు కషాయాలు వాడితే ఖర్చు తగ్గడంతో పాటు పంటకు రక్షణ మంచి దిగుబడులు వస్తాయన్నారు. పంట పూర్తయిన తర్వాత వేసవి రాకమునుపే లోతుక్కులు చేయించాలన్నారు. దీంతో ఏరు పురుగు అన్ని బయటపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజకుమారి ఏపీ సి ఎస్ ఎఫ్ రైతులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి

# నలంద హైస్కూల్ యాజమాన్యం ఆర్థిక సహాయం



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, నవంబర్ 18:** ఈ నెల 16 వ తేదీన లక్కిరెడ్డిపల్లిలోని కోర్టు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన అజయ్ కుటుంబానికి నలంద కరస్పాండెంట్ బాలసుబ్రమణ్యం వెంకటరమణ 6000 ఆర్థిక సహాయం మంగళవారం కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా గాయపడిన అజయ్‌కి మెదడుకు దెబ్బ తగలడంతో అతని కుటుంబం చికిత్స చేయించలేని స్థితిలో ఉందని వేడుకున్నారు. దీంతో దాతలు నలందా హైస్కూల్ యాజమాన్యం వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసింది. మరికొందరు ఈ పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని వారు కోరారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, నవంబర్ 18:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు. 58 వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయాలలో ఇతిహాసాలు రామాయణం మహాభారత గ్రంథాలు ఎన్నో ఉంటాయని విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని అందించే పుస్తకాలు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు విజయభాస్కర్ హాస్పిటల్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ మెంబర్ రాజశేఖర్ ఉపాధ్యాయుడు ఉపాధ్యాయులు వేమిరెడ్డి సుబ్బారెడ్డి సువర్ణముకి రోజమ్మ విద్యా కమిటీ మెంబర్ చంద్రకళ సిఆర్పి రామ్మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.

### సౌది బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు

## కేంద్రం సహాయం అందించాలి

**- కిసాన్ కాంగ్రెస్ దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 18:** సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో హైదరాబాద్ వాసులు మృతి చెందడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి విచారం వ్యక్తం చేశారు. రాయచోటిలోని కాంగ్రెస్ కార్యాలయంలో మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మృతుల కుటుంబాలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రకటించడంతో పాటు, మత సంప్రదాయంగా అంత్యక్రియలు నిర్వహించే ఏర్పాట్లు చేయించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించి, అవసరమైన సహకారాన్ని అందించాలని ఆయన కోరారు.

## పుట్టపర్తి సత్యసాయి బాబా జయంతి మహోత్సవానికి గుత్తి మున్సిపల్ సిబ్బంది



**గుత్తి – సూర్య వాస్తవం, నవంబర్ 18:** గుత్తి పట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వము వారి ఆదేశాల మేరకు భగవా న్ సత్యసాయి బాబా, పుట్టపర్తిలో వారి జన్మదిన మహోత్సవమునకు పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరగు తుండటంలో భాగంగా గుత్తి మున్సి పాలిటి నుండి కమీషనర్ బి.జబ్బార్ మియా, 10 మంది వర్కర్లు, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా ఇద్దరు శానిటేషన్ సెక్రెటరీలు శానిటేషన్, ప్రజారోగ్య దృష్ట్యా ప్రత్యేక శాని టేషన్ విధులకు హాజరవుతున్నట్లు కమీషనర్ బి.జబ్బార్ మియా తెలి యజేశారు.

## సింగరప్ప స్వామి సన్నిధిలో కార్తీక వనభోజనాలు

**- కిచ్చడి, పచ్చడి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించిన భావసారా క్షత్రియులు**



**పామిడి – సూర్య వాస్తవం, నవంబర్ 18:** పామిడి లో కిచ్చడి –పచ్చడి పండుగ భావసారా క్షత్రియ సమాజ్ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ శివారుల్లోని క్షేత్రపాల కొండ (సింగరప్ప కొండ ) కార్తీకమాసం చివరి త్రయోదశి సందర్భంగా మంగళవారం శివుడు, చెన్నకేశవ స్వాములకు పూజలు చేశారు. కార్తీక దీపాలు వెలిగించి పూజించారు. అనంతరం భజన మండలి వారు భజనలు చేశారు. కీర్తనలు చేశారు. వందలాది మందికి వనభోజనం చేశారు. ఈ వనభోజ మహోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైద్య సేవలో అగ్రగామి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

**● ఇప్పటివరకు పాతిక లక్షల మందికి వైద్య సేవలు**

**● ఉచితంగా ప్రధాన శస్త్ర చికిత్సలు ● తాజాగా రోబోటిక్ శస్త్ర చికిత్సలు**



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 18:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలోని పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లో రోగులకు రోగులకుఅత్యంత విలువైన శస్త్ర చికిత్సలను ఉచితంగా చేస్తూ ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. ఇప్పటివరకు ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 25 లక్షల వరకు శస్త్ర చికిత్సలు చేసి, రికార్డు నెలకొల్పిందని చెప్పవచ్చు. ముఖ్యంగా పుట్టపర్తిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన నిర్మల వైద్య సేవలను అందిస్తోంది. ఇది ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా పేరు పొందింది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందిస్తుంది.ప్రధాన వైద్య సేవలుకార్డియాలజీ (హృదయ వైద్యం): హృదయ శస్త్రచికిత్సలు, ఏంజియోగ్రామ్, స్టెంట్ ఇంప్లాంటేషన్, బైపాస్ శస్త్రచికిత్సలు. న్యూరోలజీ (మెదడు వైద్యం): మెదడు శస్త్రచికిత్సలు, స్ట్రోక్ చికిత్స, న్యూరో ఇమేజింగ్.నేత్ర వైద్యం (ఆఫ్తాల్మాలజీ): కంటి శస్త్రచికిత్సలు, కాటరాక్ట్ శస్త్రచికిత్స, రెటీనా చికిత్సలు.పీడియాట్రిక్స్ (పిల్లల వైద్యం): పిల్లలకు అన్ని రకాల వైద్య సేవలు, శస్త్రచికిత్సలు.ఆన్కాలజీ (క్యాన్సర్ చికిత్స): కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, శస్త్రచికిత్సలు.నెఫ్రాలజీ (మూత్రపిండాల వైద్యం): డయాలసిస్, మూత్రపిండాల శస్త్రచికిత్సలు.జనరల్ సర్జరీ: అన్ని రకాల శస్త్రచికిత్సలు, అత్యవసర శస్త్రచికిత్సలు. ఇమేజింగ్ సేవలు: ఎక్స్-రే, అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, ఎమ్ఆర్ఐ.ల్యాబ్ టెస్ట్‌లు: అన్ని రకాల రక్త పరీక్షలు, బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ పరీక్షలు. ప్రత్యేకతలు అన్ని సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఉచిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా పేరు పొందింది. అత్యాధునిక సాంకేతికత, ప్రపంచస్థాయి వైద్య నిపుణులు ఉన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది రోగులకు సేవలు అందిస్తుంది. ఈ ఆసుపత్రి ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన ఉచిత వైద్య సేవల కేంద్రంగా ఉంది, ప్రతి సంవత్సరం అనేక మంది రోగులకు జీవితాన్ని మార్చే సేవలు అందిస్తోంది.

**రోబోటిక్ ద్వారా శస్త్ర చికిత్సలు :** తాజాగా శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రత్యేకంగా రోబోటిక్ శస్త్ర చికిత్సలు సైతం చేపట్టారు. అనగా గుండె, మెదడు తదితర చికిత్సల విషయంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో శస్త్ర చికిత్స అంతా కూడా రోబోటిక్ లతోనే పూర్తి చేయడం జరుగుతుంది. అంతర్జాతీయ స్థాయిలో నిపుణుల పర్యవేక్షణలో ఇదంతా జరిగే విధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు. ఇటీవలనే అనగా కేవలం నెల రోజుల క్రితమే ఇలాంటి చికిత్స చేయడం ఆసుపత్రి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. శ్రీ సత్య సాయి బాబా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనం ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యంగా పేరు పొందింది. ఈ ఆసుపత్రి ప్రశాంతిగ్రామ్ (పుట్టపర్తి, ఆంధ్రప్రదేశ్) లో ఉంది మరియు 1991లో ప్రారంభించబడింది. ఈ ఆసుపత్రి ప్రపంచ స్థాయి టెర్షియరీ కేర్ సౌకర్యాలను అందిస్తుంది. అన్ని రోగులకు పూర్తిగా ఉచితంగా వైద్య సేవలు అందిస్తుంది.భవన నిర్మాణం మరియు స్థాపనఈ ఆసుపత్రి భవనం 110 ఎకరాల భూమిలో నిర్మించబడింది మరియు దీని నిర్మాణానికి కేవలం 6 నెలలు పట్టింది.భవనం యొక్క స్ట్రక్చరల్ ఏరియా 320,000 చదరపు అడుగులు ఉంది. భవన డిజైన్‌ను లండన్‌లోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌కు చెందిన ప్రొఫెసర్ కీత్ క్రిచ్లో రూపొందించారు. భవనం యొక్క ఆర్కిటెక్చర్ ప్రాచీన హిందూ, ఇస్లామిక్ శైలుల మిశ్రమంగా ఉంది. మధ్యలో పెద్ద డోమ్ ఉంది. దానికి రెండు వైపులా నాలుగు భవనాలు ఉన్నాయి. భవనం యొక్క డిజైన్ శ్రీ సత్య సాయి బాబా హృదయాన్ని, ఆయన రెండు చేతులు మానవత్వాన్ని ఆలింగనం చేస్తున్నట్లు సూచిస్తుందని చెబుతారు.సౌకర్యాలు, సేవలుఈ ఆసుపత్రిలో 300 బెడ్స్ ఉన్నాయి.14 ఆపరేషన్ థియేటర్స్, ఒక ఇంటెన్సివ్ కేర్ యూనిట్, రెండు కార్డియాక్ కాథెటరైజేషన్ లాబ్స్, ఐదు ఇన్‌పేషెంట్ వార్డులు, 24 గంటల ఎమర్జెన్సీ యూనిట్ ఉన్నాయి.కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ మరియు వాస్కులర్ సర్జరీ, యూరాలజీ, ఆప్తాల్మాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, గ్యాస్ట్రోఎంటరాలజీ, అనెస్థీసియా, లాబొరేటరీ సర్వీసెస్, మెడికల్ ఇమేజింగ్ వంటి విభాగాలు ఉన్నాయి. భారతదేశం, విదేశాల నుండి వచ్చే రోగులుఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రత్యేకతలుఈ ఆసుపత్రి ప్రపంచంలోనే అత్యంత త్వరగా నిర్మించబడిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా పేరు పొందింది.భవనం యొక్క నిర్మాణం ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలకు ప్రమాణంగా ఉంది. ఆసుపత్రి భవనం ప్రశాంతిగ్రామ్ లో ఉన్న స్వామి వాటిక సమీపంలో ఉంది. ప్రకృతి సౌందర్యంతో కూడిన ప్రాంతంలో ఉంది. ఈ ఆసుపత్రి భవనం శ్రీ సత్య సాయి బాబా మానవత్వానికి చేసిన అమూల్యమైన సేవకు ప్రతీకగా నిలుస్తుంది.

# స్టెప్‌లో జిల్లా స్థాయి యువజనోత్సవాలు

**● కమీషనర్, యువజన సర్వీసుల శాఖ, విజయవాడ జిల్లా కలెక్టర్**





**అన్నమయ్య బ్యూరో – సూర్యవాస్తవం, నవంబర్ 18:** అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు, రాయచోటి నందలి భాస్కర్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, సైన్స్‌లో మంగళవారం జిల్లా యువజనోత్సవాలు-2025 నిర్వహించడమైనదని స్టెప్, ఇంచార్జి సి.ఇ.ఓ వి.వి.సుబ్బరాయుడు తెలియజేసారు అలాగే ఆయన మాట్లాడుతూ, ఈ యువజోత్సవాలు స్వామి వివేకానందుని జన్మదినం జనవరి 12 ని పురస్కరించుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో జరుగుతాయని తెలిపారు. ఈయువజనోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఈ యువజనోత్సవాలలో యువత విరివిగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, యువత చదువుతో సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని కొనియాడారు. బిట్స్ కలాసాల డైరెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ, స్టెప్ వారు ఈ యువజనోత్సవాలు మా కళాశాలలో నిర్వహించడం ఆనందదాయకమని, ఇటివంటి కార్యక్రమాలు మరెన్నో మా కళాశాల నందు నిర్వహించాలని కోరారు. ఈయువజనోత్సవాలలో దాదాపు 350 మంది జిల్లా నలుమూలల నుంచి వివిధ పోటీల నందు పాల్గొనుటకు వారి పేర్లను నమోదు చేసుకున్ని పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల సిబ్బంది, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రుల బృందం



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 18:** భగవాన్ శ్రీ సత్యసాయి జయంతి ఉత్సవాలలో భాగంగా నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇతర ప్రముఖులు విచ్చేయుచున్న సందర్భంగా మంగళవారం పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక పనులను జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ, పరిశీలించారు. ఈ పరిశీలనలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులకు హిల్ వ్యూ స్టేడియంలో జరుగుతున్న పనుల పురోగతిపై రాష్ట్ర నోడల్ అధికారులు యం.టి.కృష్ణ బాబు, జి.వీర పాండియన్, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, డిఐజి షిమోషి భాజ్పై, ఆర్డీవోలు మహేష్, సువర్ణ, వివిఎస్‌శర్మ, ట్రస్టుసభ్యులు, అధికారులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్వాగతం



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 18:** రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి నారా చంద్రబాబు నాయుడు,, ఐటీ శాఖ నారా లోకేష్‌కు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు మంగళవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేశారు. పుట్టపర్తి విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి, రాష్ట్ర రెవిన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ, వైద్యారోగ్య శాఖ సత్యకుమార్ యాదవ్, చీఫ్ సెక్రటరీ విజయానంద్, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఎంపీ బికేపార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎంఎస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ప్రముఖ టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్, ప్రముఖ బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

## శ్రీ చైతన్య బ్రాంచ్ 2 లో నాసా కిట్లు పంపిణీ




**పామిడి– సూర్య వాస్తవం, నవంబర్ 18:** గుంతకల్లు పట్టణంలోని పి అండ్ టి కాలనీలో గల శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నాసా ప్రాజెక్ట్ నిర్వహణలో భాగంగా 36మంది విద్యార్థులకు పాఠశాల విద్యాసంస్థల ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అకాడమిక్ కోఆర్డినేటర్ కె నాగభూషణం చేతుల మీదుగా మంగళవారం నా సాకెట్లు పంపిణీ చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పురుషోత్తం, అకాడమిక్ డీన్ మస్తాన్ రావు, సి ఇన్చార్జి ఖాది హుస్సేన, నాసా ఇన్చార్జ్ రుక్సానా, ప్రైమరీ ఇన్చార్జ్ పద్మా, ఉపాధ్యాయు లందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## ఎస్సీ సెల్ వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్నూర్ గంగాధర్



**కదిరి – సూర్య వాస్తవం, నవంబర్ 18:** వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యదర్శిగా కదిరి కి చెందిన చెన్నూర్ గంగాధర్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో మాట్లాడుతూ నా ఈ ఎంపికకు సహకరించిన కదిరి వైసిపి సమన్వయకర్త బిఎస్ మక్బూల్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ఉద్యమాల ద్వారా నిరసనలను వ్యక్తపరుస్తూ నా ఎంపికకు కృషిచేసిన వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి



**గోరంట్ల – సూర్య వాస్తవం, నవంబర్ 18:** గోరంట్ల మండలం లోని బూదిలి తండా కు చెందిన రైతు శంకర్ నాయక్ గోరంట్ల రోడ్డులో రోడ్డు దాటుతుండగా కారు డీ కొనడంతో అక్కడికక్కడే అతను మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి స్థానిక కూటమి నాయకులతో కలిసి పరామర్శించారు. అలాగే ఆ కుటుంబానికి అండగా వుంటామని, భరోసా కల్పించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే ఎంపీటీసీ ఈడిగ మంజునాథ్ గౌడ్, ఈడిగ కుమార్ గౌడ్, గంధం బాలాజీ, శేషాద్రి, ఈడిగ రవి, బొంబాయి శ్రీరాములు, షబ్బీర్, రామచంద్ర, షఫీ, ధనుంజయ నాయక్, జావితి బయప్ప, వెంకట రమణ నాయక్, గంధం చంద్ర, జయరాం నాయక్, సోము నాయక్ వెంకటేష్ నాయక్ రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలతోనే మరింత విజ్ఞానం

**• రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం సురేష్**






**గోరంట్ల – సూర్య వాస్తవం, నవంబర్ 18:** గ్రంథాలయాలలో మరింత విజ్ఞానం పొందవచ్చని ప్రతి ఒక్కరు విజ్ఞాన భాండాగారాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల లో భాగంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలోను, జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం గోరంట్ల గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా, రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షు డు జిఎం సురేష్ కమిటీ అధ్యక్షులు పారిశ్రామికవేత రామలింగారెడ్డి మాట్లాడుతూ జిఎం సురేష్ వారి ఫ్యామిలీ సేవా భావం గల కుటుంబమని అతని యొక్క సేవను భగవంతుడు గుర్తించి ఈ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావడం చాలా ఆనందంగా ఉన్నదని సన్మానించారు. ఈ గ్రంథాలయమును అభివృద్ధికి మనము శాయశక్తుల కృషిచేసి మరిన్ని పుస్తకాలను తీసుకొని విద్యార్థినీ విద్యార్థులకు సహకారం అందిస్తానని పేద పిల్లలు కష్టపడి చదివి అభివృద్ధి కావాలన్నారు, అలాగే రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ జిఎం సురేష్ సినీ నిర్మాత గోరంట్ల మండలంలో రోహిత్ అనే అబ్బాయి హిందూపురం డిగ్రీ కాలేజీలో చదువుతూకుస్తీ పోటీలలో మన గోరంట్ల మండలాన్ని రాష్ట్రస్థాయిలో తీసుకువెళ్లి మన ఖ్యాతిని పెంచారని నేను ఎంతో గర్వపడుతూ ఆ అబ్బాయికి అన్ని విధాల సహకరిస్తానన్నారు. మా మండలానికి జాతీయ స్థాయిలో వెళుతున్న రోహిత్ కు ఆ దేవదేవుని ఆశీస్సులు అన్నివేళలా ఉండాలని భగవంతుని కోరుతున్నానని జిఎం సురేష్ అన్నారు. రిటైర్డ్ ఎంఈఓ శ్రీరాములు మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల్లోనే ఉన్నదని యువత క్రమశిక్షణగా ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాలను శ్రద్ధగా చదివి వీలైన సమయంలో గ్రంథాలలకు వచ్చి మంచి మంచి కథలను కాంపిటీషన్ ఎగ్జామ్స్ లో ప్రిపేర్ అవడానికి మంచి వేదిక గ్రంథాలయం అన్నారు. రిటైర్డ్ ఎంఈఓ జయ చంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాన్ని జిల్లాలో అత్యున్నతమైన స్థానం తీసుకువెళ్లి ప్రక్క జిల్లాల్లో గోరంట్ల మండలము గ్రంథాలయము పేరు ప్రఖ్యాతలు రాష్ట్ర స్థాయిలలో వెళ్లాలని వాటికి అన్ని విధాల మేము కృషి చేస్తామని పుర ప్రముఖులు కూడా తోడ్పాటు కావాలని పేరు రిటైర్డ్ ఆర్డీవో మరియు రెడ్ క్రాస్ సంస్థ సెక్రెటరీ విశ్వనాథ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ భక్తవత్సలం కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎంఈఓ శ్రీరాములు కమిటీ అధ్యక్షులు అన్నపూర్ణ ఆదినారాయణ పాల్గొని విద్యార్థులను దుశాల్వాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్డీవో విశ్వనాథ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు మనకెంతో ఉపయోగ పడుతున్నా యన్నారు, వాటి లో గ్రంథాలు కవులు రచించిన పద్య లు గ్రంథాలయ వాటిలో ఉన్న సారాంశాలు మనకు ఎంతో ఉపయోగపడుతున్నాయి వాటిలో చరిత్రను తెలుసుకోవడానికి సమాజంలో జరుగుతున్న సమాచారం పత్రికలు ద్వారా అపారమైన తెలివితేటలను జ్ఞానాన్ని సంపాదించుకునే సరస్వతి దేవాలయం లాంటిది గ్రంథాలయం. విద్యార్థులు మీ రు జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకునే విధంగా మీకు వీలైన సమయంలో గ్రంథాలయానికి వచ్చి మంచి మంచి పుస్తకాలు నీతికథలు,పద్య భాగము లో తాత్పర్యం అర్థం చేసుకోవాలి, కాంపిటీషన్ పుస్తకాలు చదివి జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకొనే విధంగా ప్రయత్నం చేయండి అపారమైన జ్ఞానాన్ని సంపాదించి దేశ పురోగతికి అభివృద్ధి పడాలని అన్నారు. అభివృద్ధి కమిటీ కార్యదర్శి బైసాని శ్రీనివాస్, గుప్తా సంయుక్త కార్యదర్శి రమేష్ బాబు, కమిటీ గౌర సలహాదారుడు రిటైర్డ్ జయచంద్ర రెడ్డి, కమిటీ కార్యవర్గ సభ్యులు రిటైర్డ్ ఉపాధ్యాయులు నరహర మూర్తి, వెంకటరమణ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

### 14వ శతాబ్దం నాటి

# సంస్కృత శాసనాన్ని కనుగొన్న మైనాస్వామి



**గోరంట్ల – సూర్య వాస్తవం, నవంబర్ 18:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం పాత దేవరపల్లిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ గుడిలో దీపస్థంభంపై 14 వ శతాబ్దం నాటి సంస్కృత శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు మైనాస్వామి మంగళవారం మీడియాకు తెలిపారు. చారిత్రక పరిశోధకుడు బుక్కపట్నం గోపి శాసనాలను గుర్తించగా మైనా స్వామి వాటిని పరిష్కరించారు, దీపస్తంభంపై కన్నడ భాషలో రాసిన సంస్కృత శాసనం "శుభమస్తు సంభూత ధాత్రి త్రిత్వం ప్రరోహ" అని మొదలవుతున్నది. త్రిమూర్తులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల కృపతో భూమండలం అభివృద్ధి చెందుతుంది అని అర్థం. రాజు పేరు జగపతి రాజు అని, ఊరి పేరు కనకగిరి అని శాసనం పేర్కొంటున్నది. బహుశః జగపతి రాజు చెన్నకేశవాలయానికి దీప స్తంభాన్ని బహూకరించి ఉంటాడని మైనాస్వామి వివరించారు. కనకగిరి విజయనగర సామ్రాజ్య ఒకనాటి రాజధాని హంపి సమీపంలో ఉంది. హొయసల రాజ్య రాజధాని "దోరసముద్రం"(కర్ణాటకలోని హళేబీడు) పేరు శాసనంలో కనిపించడం ఆశ్చర్యకరం. శాసనంలోని అక్షరాలను బట్టి శాసనం 14 వ శతాబ్దానికి చెందినదిగా భావించవచ్చునని చరిత్రకారుడు పేర్కొన్నారు. ఇలా ఉండగా గుడి ప్రవేశద్వారం ఎదురుగా ఉన్న రాతి పలక శాసనాన్ని తెలుగులో శాలివాహన శకం 1514, అంటే సామాన్య శకం 1592 నాడు రాసినట్టు చరిత్రకారులు చెప్పారు. విజయనగర సామ్రాజ్య రెండో రాజధాని పెనుకొండ నుంచి పాలన సాగిస్తున్న అరవీటి వంశానికి చెందిన ఒకటో వెంకటపతి రాయల హయాంలో చేసిన భూదాన అంశాన్ని తెలుగు శాసనం తెలుపుతున్నదని మైనా స్వామి తెలియజేశారు.

### వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో

# సెలవు రోజులను మిన హాయించండి : ఎస్టీయూ



**గోరంట్ల – సూర్య వాస్తవం, నవంబర్ 18:** పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక నుండి రెండవ శనివారాలు, ఆదివారాలు, సంక్రాంతి సెలవులను మినహాయించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పాఠశాలలలో ఎస్టీయూ సభ్యత కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరామం లేని చదువుల వలన పిల్లలు మానసికంగా శారీరకంగా ఇబ్బంది పడతారని, విరామం లేని చదువుల వలన పిల్లలకు ఒనగూరే ప్రయోజనం ఏమీలేదని తెలిపారు. పిల్లల మానసిక సంసిద్ధతను దృష్టిలో పెట్టుకుని పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక నుండి సెలవు రోజులను నియమించాలని తెలిపారు. ఇప్పటికే బోధనేతర పనులతో తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్న ఉపాధ్యాయులకు సెలవు రోజుల్లో కూడా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడం తలకు మించిన భారమని తెలిపారు. గత సంవత్సరం వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సెలవు దినాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్‌లు మంజూరు చేయకపోవడం అన్యాయమన్నారు. ఈ సంవత్సరం తయారు చేసే పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో రెండవ శనివారాలు, ఆదివారాలు, సంక్రాంతి సెలవులను మినహాయించి ప్రణాళికను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ దొడ్డం రవీంద్రనాథ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, మండల బాధ్యులు విజయ్ కుమార్, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై

# మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైర్

- రైతులకు కూటమి ప్రభుత్వం దగా
- పెట్టుబడి సాయంలో 7 లక్షల మంది రైతులు కట్
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎద్దేవా



**నెల్లూరు – సూర్య వాస్తవం, నవంబర్ 18:** నెల్లూరు వైయస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి. 2024 జూన్ నుంచి సూపర్ సిక్స్ అన్న బాబు మాటలు బూటకం. తొలి ఏడాదే రైతుల పెట్టుబడి సాయానికి ఎగనామం. రెండో ఏడాది కూడా అదే తరహా మోసం. అరకొర సాయం, వైయస్.జగన్ హయాంలో 53.58 లక్షల మందికి రైతుభరోసా. వారి సంఖ్యను 46.85 లక్షలకే కుదించిన కూటమి ప్రభుత్వం. ఇది పూర్తిగా రైతు ద్రోహి ప్రభుత్వం, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజం. రైతులను తీవ్రంగా వేధిస్తున్న యూరియా కొరత, రేషన్ కార్డు తరహాలో యూరియా కార్డులు రూ.150 అదనంగా బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు. సకాలంలో రైతులకు అవసరమైన యూరియా అందించాలి,ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేయడం చంద్రబాబుకి వెన్నతో పెట్టిన విద్య అని.. ఎన్నికల ముందు అనేక హామీలిచ్చి గెల్చిన తర్వాత మొహం చాటేయడం బాబుకు అలవాటేనని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. 2024 జూన్ నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలుచేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. తొలి ఏడాదే రైతుల పెట్టుబడి సాయానికి ఎగనామం పెట్టగా.. రెండో ఏడాది అరాకొర సాయంతో 7 లక్షల మంది రైతులకు మొండి చేయి చూపించారని మండిపడ్డారు. నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, వైయస్.జగన్ హయాంలో 53.58 లక్షల మందికి రైతుభరోసా అందితే.. వారి సంఖ్యను 46.85 లక్షలకే కుదించిన చంద్రబాబుది రైతు ద్రోహి ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మార్కెట్ లో రూ.150 వరకు అధిక ధరకు అమ్ముకుంటున్నా.. రైతులకు కనీసం యూరియా అందించలేని ప్రభుత్వ అసమర్థతను ఆక్షేపించారు. విత్తనం నుంచి విక్రయం వరకు అన్నదాతకు అండగా వైయస్.జగన్ ప్రభుత్వం నిలబడితే... రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని తేల్చి చెప్పారు.

ప్రెస్‌మీట్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే.

**రైతులంటే చిత్తశుద్ధి లేని ప్రభుత్వం:** చంద్రబాబు నాయుడుకి రైతుల పట్ల చిత్తశుద్ధి శూన్యం. రైతులకు ఎన్నికల్లో హామీలిచ్చి వారితో ఓట్లేయించుకుని.. ఎన్నికల గడిచిన తర్వాత వారిని వదిలేయడం చంద్రబాబుకి అలవాటు. అందులో భాగంగానే 2014 ఎన్నికల్లో రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశాడు. 2024 ఎన్నికల్లో అన్నదాత సుఖీభవ పేరుతో మోసం చేశాడు. వైయస్సార్సీపీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. మాపై విమర్శలు చేయడం, వ్యక్తిగతంగా మా పైనా, పార్టీ కార్యాలయాల పైనా దాడులు చేయడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారింది. జూన్ 2024 నుంచి సూపర్ సిక్స్ అమలు చేస్తానన్న హామీ గుర్తుందా చంద్రబాబూ? అదే సమయంలో రైతుకి రూ.20 వేలు ఇస్తామన్నారు. ఏడాదికి రూ.1.04 లక్షలు ఐదేళ్లకి రూ.5.20లక్షలుఇస్తామన్నారు. దానికి కట్టుబడి ఉన్నారా? జూన్ 2024 నుంచి ఇస్తామన్న మాట మీద నిలబడ్డారా? లేదు మాట తప్పామని ఒప్పుకుంటున్నారా? చంద్రబాబు హామీలను మర్చిపోయిన నటిస్తున్నాడు, ఆయన మర్చిపోయిన మేం గుర్తు చేస్తూనే ఉంటాం, ప్రశ్నిస్తూనే ఉంటాం. రైతులకు నిలువునా మోసం.వాస్తవానికి వైయస్.జగన్ ప్రభుత్వంలో ఆఖరి ఏడాది 53.58 లక్షల మంది రైతులకు రైతుభరోసా ఇచ్చారు. మీ ప్రభుత్వం వచ్చేనాటికి ఆ సంఖ్య పెరుగుతుందే తప్ప, తగ్గదు. కానీ మీరు తొలి ఏడాదే రూ.20వేలు కేంద్రప్రభుత్వంతో సంబధం లేకుండా ఇస్తామని చెప్పారు. ఆ లెక్క ప్రకారం రూ.10,716 కోట్లు, రెండేళ్లకి రూ.21,432 కోట్ల రైతులకు మీరిచ్చిన హామీ ప్రకారమే జమ చేయాలి. కానీ తొలి ఏడాది ఇవ్వాల్సిన రూ.10,716 కోట్లకు గానూ ఒక్క రూపాయి రైతులకు జమ చేయలేదు. రెండో ఏడాదికి వచ్చేసరికి పెట్టుబడి సాయం అందించాల్సిన రైతుల సంఖ్య 53.58 లక్షల నుంచి 46.85 లక్షల మందికి కుదించారు. ఇవ్వాల్సిన సాయంలో కూడా కోత పెట్టి రూ.14 వేలు మేము ఇస్తాం, రూ.6 వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పి.. తన వాటా రూ.6,300 కోట్లు అని లెక్కకట్టి.. అందులో గతంలో రూ.2,300 కోట్లు ఇచ్చారు, రేపు చంద్రబాబు మరో రూ.2,300 కోట్లు ఇస్తామని ప్రకటించారు. అంటే రైతులకి ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ. 21,432 కోట్లకు గానూ రేపు జమ చేయబోయే మొత్తంతో కలుపుకుంటే కేవలం రూ.4,600 మాత్రమే రైతులకు ఇచ్చినట్లు లెక్క. అంటే రైతులను ఎంత దారుణంగా మోసం చేశారో తెలుస్తుంది. వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో రూ.34,288 కోట్లు పెట్టుబడి సాయం కింది అందిస్తే.. ఇవాళ కూటమి ప్రభుత్వం దాదాపు 7లక్షల మంది రైతులకు కోత విధించడంతో పాటు, ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తామని ప్రకటించి కేవలం రూ.14 వేలు మాత్రమే ఇవ్వడం ఒక ఎత్తైతే... అందులో కూడా ఒక ఏడాది రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎగరగొట్టడం మరింత దుర్మార్గం.

**కౌలు రైతుల గురించి నోరు మెదపని పవన్ కళ్యాణ్:** చంద్రబాబు ప్రభుత్వం కౌలు రైతులకు రెండేళ్లు కూడా మొండిచేయి చూపించింది. ఆరోజు వైయస్సార్సీపీ ప్రభుత్వంలో కౌలు రైతులకు అన్యాయం జరుగుతుందని మొసలి కన్నీరు కార్చి, వారిని పరామర్శించిన పవన్‌కళ్యాణ్ ఇవాళ కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూ ఉప ముఖ్యమంత్రిగా ఉంటూ కూడా కౌలురైతులను చంద్రబాబు మోసం చేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడ్డం లేదు? కచ్చితంగా వారికి పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలి?. అన్నదాత సుఖీభవలో ఆంక్షల పేరుతో కోత మరోవైపు రైతులు వారికి సంబంధించిన భూముల వివరాలు వెబ్‌ల్యాండ్‌లో నమోదైన రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం చేస్తున్న ప్రభుత్వం.వెబ్ ల్యాండ్ లో భూముల వివరాలు నమోదు కాని వారికి పెట్టుబడి సాయాన్ని అందించడం లేదు. వాస్తవానికి వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నాన్ వెబ్ ల్యాండ్ రైతుల వివరాలను కూడా నమోదు చేసుకుని వారికి కూడా రైతు భరోసా అందించారు. ఎవరైనా రైతు చనిపోతే... ఆ కుటుంబంలో ఉన్న వారసుడి కోసం ప్రత్యేకంగా మాడ్యూల్ రూపొందించి ఫ్యామిలీ సర్టిఫికేట్ ప్రకారం వారసుల్లో ఒకరికి రైతు భరోసా సాయం అందించాం. ఇవాళ ఈ సాఫ్ట్‌వేర్ ను కూడా కూటమి ప్రభుత్వం లేకుండా చేసింది. రీసర్వే పేరుతో వెబ్‌ల్యాండ్‌ను హైడ్ చేస్తున్నారు. రైతులకు సంబంధించి రీ సర్వే జరుగుతున్న భూముల్లో ఫైనల్ నోటిఫికేషన్ అయి, ఆర్వో అయినంతవరకు ఆ రైతులకు అన్నదాత సుఖీభవ రాదు. ఇక డీకేటీ, ప్రభుత్వభూములని వ కాలమ్ లో ఉంటే వారికి కూడా పెట్టుబడి సాయం అందడం లేదు. ఇలా రకరకాలుగా నిబంధనలు పెట్టి లక్షల సంఖ్యల్లో అన్నదాత సుఖీభవ పథకానికి ఎగనామం పెట్టారు. దానికి సంబంధించి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసుకుంటే దానికి కూడా అతీ, గతీ లేదు. వైయస్.జగన్ హయాంలో వారంరోజుల్లో గ్రీవెన్స్‌కి వెళ్లి రైతుభరోసా రాలేదంటే దాన్ని పరిష్కరించే పరిస్థితి ఉండేది. కానీ కూటమి ప్రభుత్వంలో రేపు పెట్టుబడి సాయం రైతుల అకౌంట్లలో జమ చేస్తామని చెప్పినా... ఆ జాబితాలో లేని రైతులు తమ గ్రీవెన్స్ ని ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి. అంటే కేవలం మొక్కుబడి వ్యవహారం తప్ప... నిజంగా రైతులకు మేలుచేయాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే 7 లక్షల మంది రైతులు ఈ పథకానికి దూరమయ్యారు. చివరకు ప్రభుత్వం ప్రకటించిన 46.85 లక్షల మందికైనా సక్రమంగా జమ చేసిందా అంటే అది కూడా లేని పరిస్థితి... జాబితాలో తమ పేర్లు ఉన్నా డబ్బులు అకౌంట్ లో జమ కాలేదని రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దుస్థితి. రైతులను పూర్తిగా గాలికొదిలిన కూటమి ప్రభుత్వం, మీ అధికారి పత్రికలోనే యూరియా కొరత వెంటాడుతుందని ప్రధాన శీర్షికలో వార్తలు రాశారు. బ్లాక్ మార్కెట్ లో రూ.150 అదనంగా అమ్ముతున్నారు. ప్రశ్నిస్తే నో స్టాక్ బోర్డులు పెడుతున్నారని రాస్తే... ఈ ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. నెల్లూరు జిల్లాలో తీవ్రంగా యూరియా కొరత వేధిస్తుంది. ఇటీవల మీరు నిర్వహించిన ఓ సమావేశంలో 7.50 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని ప్రకటించారు. దానికి సంబంధించి ఎంత మేర యూరియా అందుబాటులో ఉండాలి. డీఏపీ లాంటి దుక్కుపిండి ఎంత అందుబాటులో ఉండాలన్నది కనీసం లెక్కలు వేసుకోలేదు. ఫలితంగా రూ.270 అమ్మాల్సిన యూరియా బస్తా రూ.420 – రూ.450 అమ్ముతుంది. రైతు నిలువుదోపిడీకీ గురవుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదు. పైగా అంతా సవ్యంగా జరుగుతుందని సిగ్గుమాలిన చంద్రబాబు ప్రభుత్వం ప్రకటనలివ్వడం దారుణం. సక్రమంగా రైతులకు యూరియా ఇవ్వలేక రేషన్ కార్డుల తరహాలో ఎకరాకు 3 బస్తాలిస్తామని.. యూరియా కార్డులిస్తున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం మాత్రమే. వైయస్.జగన్ హయాంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎంత కావాలంటే అంత యూరియా సరఫరా చేశాం. కారణం వైయస్.జగన్ ప్రభుత్వానికి రైతులంటే చిత్తశుద్ధి ఉంది, వారి సంక్షేమం కోసం పని చేయబట్టే యూరియా కొరత లేదు.

**రైతుకు అండగా వైయస్సార్సీపీ ప్రభుత్వం:** రైతులకంటే చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. జగన్‌గారి హయాంలో ఉచిత పంటలబీమా ఉంటే దానికి చంద్రబాబు మంగళం పాడాడు. ఇ – క్రాప్ రద్దు చేశాడు. రైతుకు పెట్టుబడి సాయం కింద ఇచ్చే రైతు భరోసాకు అన్నదాత సుఖీభవ అని పేరు మార్చి.. పథకాన్ని కూడా కుదించాడు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతుకు అండగా ఉండే రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశాడు. అగ్రిటెస్టింగ్ ల్యాబ్ లకూ మంగళం పాడాడు. అరటి రైతుల ధర లేక ఆక్రందనలో ఉన్నారు. గతంలో అరటి కేజీ రూ.20 – 25 ఉంటే ఈ ప్రభుత్వంలో కేవలం రూ.6 నుంచి రూ.7కు అమ్ముడుపోతుంది. దాన్ని నోటిఫైడ్ క్రాప్ కాకపోయినా వైయస్.జగన్ గిట్టుబాటు ధర కల్పిస్తే... ఇవాళ చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది. మొన్న మొంధా తుపానుతో సగం నష్టపోతే.. ఇవాళ గిట్టుబాటు ధర లేక మిగిలినది కూడా నష్టపోయే పరిస్థితి ఉన్నా వ్యవసాయశాఖ మంత్రి, ప్రభుత్వానికి కనీస స్పందన లేదు.

**మా హయాంలో నోటిఫైడ్ కాని పంటలకూ సాయం:** నోటిఫైడ్ క్రాఫ్ కానివాటికి కూడా వైయస్.జగన్ హయాంలో సీఎం యాప్ (కాంప్రెహెన్సివ్ మోనిటరింగ్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రొక్యూర్ మెంట్) పెట్టి.. రైతుల ఉత్పత్తుల రేటుపై నిరంతరం మానిటరింగ్ చేశాం. మార్కెట్ లో రైతుల ఉత్పత్తులకు ధర ఎలా ఉంది, ఒకవేళ రైతు నష్టపోయే విధంగా ఉంటే.. ప్రభుత్వం జోక్యం చేసుకుని వారికి ధర కల్పించడానికి ఏకంగా రూ.3వేల కోట్లతో ధరలస్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నాం. రైతు పంటలు వేసిన వెంటనే ఇ%-%క్రాప్ ద్వారా ఉచిత పంటల బీమా రైతులు ఒక్క రూపాయి చెల్లించాల్సిన అవసరం లేకుండానే 75 లక్షల ఎకరాలకు సంబంధించి 85 లక్షల రైతు కుటుంబాలకు అందించాం. ఐదేళ్లలో రూ.7800 కోట్లు రూపాయులు, ఒకే ఏడాదిలో రూ.2987 కోట్లు పరిహారం రైతులకు చెల్లించి వారిని అదుకున్న ఘతన వైయస్.జగన్ దే. ఏ సీజన్ లో రైతులు పంట నష్టపోతే అదే సీజన్ ముగిసేలోగా వారికి ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించాం. ఇవాళ చంద్రబాబు ప్రభుత్వంలో పంటల బీమా చేసుకున్న రైతుల సంఖ్య కేవలం 19 లక్షలు మాత్రమే. ఈ – క్రాప్‌లో నమోదైన రైతులకు మాత్రమే చంద్రబాబు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ చెల్లించి.. ఉచిత పంటల బీమాకు మాత్రం మంగళం పాడిందని, రైతుల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు.

## పెన్నేపల్లి చౌక దుకాణంపై ఆకస్మిక దాడి

### - స్టాక్ వివరాలు సక్రమం



**పెళ్లకూరు – సూర్యా వాస్తవం, నవంబర్ 18:** పెళ్లకూరు మండలంలోని పెన్నేపల్లి గ్రామంలో చౌక దుకాణం (దుకాణ సంఖ్య 0943021) పై మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. డీఎస్ఓ శేషాచలం ఆదేశాల మేరకు మండల తాసిల్దార్ హరికృష్ణ తన సిబ్బందితో కలిసి ఈ దాడిని చేపట్టారు. తనిఖీ సందర్భంగా ఎమ్మార్వో వెల్లడించిన వివరాల ప్రకారం, దుకాణంలో బియ్యం 14 బస్తాలు, చక్కెర 23 ప్యాకెట్లు, రాగులు 162 కిలోలు అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. దుకాణంలో ఉన్న స్టాక్ వివరాలు ఆన్లైన్‌లో నమోదైన వివరాలకు పూర్తిగా అనుగుణంగా ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామంలోని రేషన్ కార్డుదారులను విచారించగా, సరుకులు సక్రమంగా పంపిణీ అవుతున్నాయని పలువురు స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్ బాయ్, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి సమన్వయం అవసరం

### - నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**నాయుడుపేట – సూర్యా వాస్తవం, నవంబర్ 18:** గ్రామాభివృద్ధి సాధించాలంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి తెలిపారు. మంగళవారం నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయితీలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో రహదారులు నిర్మాణం, ఆలయాలు, పాఠశాలల్లో పచ్చదన కార్యక్రమాలు చేపట్టి వాటిని క్రమం తప్పకుండా సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వనరులను సమర్థవంతంగా వినియోగించి పరస్పర సమన్వయంతో పని చేస్తే గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్లగలవని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ జాలిరెడ్డి, ఎంపీడీఓ కె. సురేష్ బాబు, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కటారిపల్లిలో పొలంలో బయటపడ్డ పురాతన కృష్ణుడి విగ్రహం



**గాండ్లపెంట – సూర్య వాస్తవం, నవంబర్ 18:** మండలం లోని కటారపల్లి గ్రామంలో వెంకటనారాయణ రెడ్డి ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా కృష్ణుడి పురాతన రాతి విగ్రహం బయట పడింది. పురాతన కృష్ణుడి విగ్రహం బయటపడింది అని తెలుసుకున్న గ్రామ ప్రజ లందరూ చూడడానికి తండోప తండాలుగా తరలి వెళ్లారు.

## వరల్డ్ పైల్స్ డే శతాయు ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం



**నాయుడుపేట – సూర్యా వాస్తవం, నవంబర్ 18:** నవంబర్ 20 వరల్డ్ పైల్స్ డేను పురస్కరించుకొని నాయుడుపేట ఆంధ్ర బ్యాంక్ వీధిలోని శతాయు ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పైల్స్ సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చీఫ్ సర్జన్ డా.అనిల్ ముసునూరు (ఎంఎస్–ఆయుర్వేద) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 నుండి 30 వరకు పైల్స్, ఫిషర్ ఇన్ ఎనో, ఫిస్టులా బాధితులకు ఉచిత పరీక్షలు, ఓపీ సేవలు, మందులు అందజేయనున్నట్టు తెలిపారు. సర్జరీలపై ప్రత్యేకంగా 50 శాతం రాయితీ అందుబాటులో ఉందని, మొదట రిజిస్ట్రేషన్ చేసుకున్న 25 మందికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని వివరించారు. నాయుడుపేటతో పాటు పరిసర మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డా.అనిల్ ముసునూరు కోరారు. మరిన్ని వివరాలకు 79010 33399 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# కలెక్టర్ డా.సిరి అకస్మిక తనిఖీలు

## • అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించండి : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు క్రైమ్ - సూర్య వాస్తవం, నవంబర్ 18:** అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు..మంగళవారం నాడు దేవనకొండ మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పిల్లలను ఏమి తిన్నారని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ, చాలా శుభ్రంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఇదే విధంగా ఉండాలని కలెక్టర్ అంగన్‌వాడీ సిబ్బందిని ఆదేశించారు. కిచెన్ గదిని పరిశీలిస్తూ కోడిగుడ్లు స్టాక్ వచ్చినపుడు వాటిని చెక్ చేసుకొని తీసుకోవాలని అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు పిల్లలకు పాలు ఇస్తున్నారా అని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... అంగన్వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు? ఈరోజు ఎంతమంది వచ్చారు?వారికి మెనూ ప్రకారమే భోజనం పెడుతున్నారా అని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో కూడా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.

**పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి :** పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... క్రమశిక్షణతో చదువుకోవడం, పాఠశాలలో ఉపాధ్యాయుల సూచనలు పాటించడం ద్వారా విజయాన్ని సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు .. ఉపాధ్యాయులు ఏ విధంగా పాఠాలు చెబుతున్నారు? భోజనం రుచిగానే పెడుతున్నారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

**మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం రుచిగా అందించాలి :** అనంతరం వంట గదిని పరిశీలిస్తూ రాగి జావ కొంచెమే చేశారు ఎందుకు అని ప్రశ్నించారు. పిల్లలు కొంతమంది మాత్రమే తాగుతున్నారు సిబ్బంది చెప్పగా విద్యార్థులందరికీ సరిపడే విధంగా రాగి జావ తయారుచేసి, అందరూ తాగే విధంగా పిల్లలను ఒప్పించాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజన రుచి చూసి, భోజనం రుచిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల విద్యా శాఖాధికారి తరచుగా పాఠశాలలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం రుచిగా ఉండేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. మెనూ ప్రకారం రుచి, శుచి తో కూడిన మధ్యాహ్న భోజనం వడ్డించాలని పాఠశాల హెడ్మాస్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జ్యోతి, ఎమ్ఈఓ తిమ్మారెడ్డి, విజయకుమారి, హెడ్ మాస్టర్ నజీర్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.





# ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలం ఎంపికలు

## • విజన్ 24ఐ7 పవర్ ఫర్ ఆల్ లక్ష్యానికి అనుగుణంగా పౌరులు అడుగులు వేయాలి : ఎస్. ఈ. రాఘవేంద్ర





**నెల్లూరు - సూర్య వాస్తవం, నవంబర్ 18:** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే. రాఘవేంద్ర జిల్లాలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించి స్థల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగర పరిధిలోని రెండు ముఖ్యమైన ప్రదేశాలను ప్రత్యక్షంగా సందర్శించి అనుకూలతను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవేంద్రం మాట్లాడుతూ, ఒక ఈవి చార్జింగ్ స్టేషన్ ఎలా పనిచేస్తుంది. వినియోగదారుడు తన వాహనాన్ని చార్జింగ్‌కు ఎలా సమర్పించాలి? కారు, బైక్ వంటి వాహనాలకు ఎన్ని గంటల్లో చార్జింగ్ పూర్తవుతుంది, చార్జింగ్ స్టేషన్ స్థాపనలో వచ్చే ఖర్చులు, నష్టాలు, లాభాలు ఏమిటి? నెలకు సగటుగా ఎంత ఆదాయం వచ్చిన సందర్భంలో లాభదాయకత ఎట్లా ఉంటుంది. వినియోగదారులకి దీని ద్వారా అందే ప్రయోజనాలు ఏమిటి? వంటి అనేక అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు.అదే విధంగా, ఈ. వి ఛార్జింగ్ స్టేషన్ల పెరుగుదల వల్ల పర్యావరణానికి కలిగే మేలును ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, పర్యావరణ సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విజన్ 24ఐ7 పవర్ ఫర్ ఆల్ లక్ష్యానికి అనుగుణంగా మరింత మంది పౌరులు ఎలక్ట్రిక్ వాహనాల వైపు, ఈ. వి చార్జింగ్ వ్యవస్థల వైపు అడుగులు వేయాలని ఆయన కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) శేషాద్రి బాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టౌన్ - నెల్లూరు) శ్రీధర్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ విజయ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కమలానికి తెలుగు రాష్ట్రాల్లో.. పట్టని చిక్కు

**విశాఖపట్టణం, సూర్య వాస్తవం, నవంబర్ 18:** ఊరంతా ఆనందం.. కానీ మన ఇంట్లో లేదు అన్నట్టు ఉంది తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ వ్యవహారం. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆ పార్టీ హవా చాటుతోంది. ముఖ్యంగా ఉత్తర భారతదేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో సైతం అధికారంలోకి రాగలుగుతోంది. కానీ దక్షిణ భారతదేశంలో.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి ఎంత మాత్రం మెరుగుపడడం లేదు. మిత్రుల సాయంతో పర్వాలేదనిపిస్తోంది. కానీ సొంతంగా ఎదగాలన్న క్రమంలో చతికల పడుతోంది. బిజెపికి మాత్రమే ఎందుకు ఈ పరిస్థితి అనేది ఒక వాదన. నాయకుల మధ్య సమన్వయ లోపమే ఈ పరిస్థితికి కారణమన్నట్టు విశ్లేషణలు ఉన్నాయి. బీహార్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించడంతోపాటు ఎన్డీఏ తిరుగులేని విజయం సాధించడంతో.. తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త చర్చ ప్రారంభం అయింది. తెలుగు రాష్ట్రాల్లో ఇంకెప్పుడూ సంబరాలు అని ఎక్కువమంది పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు.ఏపీలో బిజెపి అభివృద్ధి అనేది ఇప్పట్లో జరిగే పనిలా కనిపించడం లేదు. ఎందుకంటే క్షేత్రస్థాయిలో ఆ పార్టీ బలం పెరగడం లేదు. దీనికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇక్కడ బలమైన రెండు ప్రాంతీయ పార్టీలు హవా చూపిస్తున్నాయి. వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయానికి ఏపీలో బిజెపి ఎంట్రీ ఇచ్చింది. విశాఖలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 1982లోనే బిజెపి విజయం సాధించింది. కానీ తరువాత సొంతంగా ఎదిగే ప్రయత్నం చేయలేదు. బిజెపి విధానాలు ఏపీ ప్రజల్లోకి బలంగా వెళ్లలేదు. జాతీయస్థాయిలో బిజెపి అవసరార్థం ఏపీలో ఉన్న రాజకీయ పొత్తులతో బిజెపిని గెలిపించాయే తప్పించి.. బిజెపి సొంతంగా ఎదిగిన దాఖలాలు మాత్రం ఏపీలో లేవు. 2019 ఎన్నికల్లో కనీసం ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. 2024లో తెలుగుదేశం, జనసేనతో జతకట్టడంతో 8 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ ప్రాతినిధ్యం పెంచుకుంది. 2029 ఎన్నికల్లో ఇదే పొత్తు కొనసాగితే పరవాలేదు కానీ.. పొత్తు లేకుంటే మాత్రం ఒక్క సీటు కూడా బిజెపి గెలిచే అవకాశం లేదు.ఏపీతో పోల్చుకుంటే తెలంగాణలో బిజెపి అభివృద్ధికి చాలా రకాల అవకాశాలు వచ్చాయి. అక్కడి ప్రజలు బిజెపిని ఆదరించారు కూడా. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పటినుంచి తెలంగాణలో బిజెపి అభివృద్ధి కావడం ప్రారంభం అయింది. క్రమేపీ తన ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ వచ్చింది. అయితే 2023లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన నాటి నుంచి బిజెపి ఎదగడం ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ప్రధాన ప్రతిపక్ష పాత్రను బిజెపి పోషించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఎనిమిది పార్లమెంట్ సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. చాలా చోట్ల డిపాజిట్లు కూడా దక్కలేదు. ఇటువంటి పరిస్థితుల్లో బిఆర్ఎస్ స్థానంలో బిజెపి వచ్చి చేరిందని విశ్లేషణలు మొదలయ్యాయి. కానీ తెలంగాణ బిజెపిలో నేతల మధ్య సమన్వయ లోపంతో పార్టీ బలహీన పడింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు కూడా బిజెపికి రాలేదు. అదే సమయంలో కెసిఆర్ పార్టీ తన బలాన్ని పెంచుకుంది. రెండో స్థానంలో నిలిచింది. అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ బిజెపి విఫలం అయింది.ఏపీలో ఎదిగే ప్రయత్నం జరగడం లేదు. తెలంగాణలో ఎదిగిన తరువాత పార్టీ బలహీనం అవుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీలో పార్టీ అభివృద్ధి అనేది కూడా జరగదు. ఎందుకంటే కేంద్రంలో ఎన్డీఏ లో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఆ కారణం చేత ఏపీలో టిడిపిని కాదని బిజెపిని మరింత బలపరిచే పరిస్థితి కనిపించడం లేదు. తెలంగాణలో కెసిఆర్ పార్టీని కాపాడేందుకు బిజెపి తనను తాను తగ్గించుకుంది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ తో బిజెపి చేతులు కలిపిందన్న మాటలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. బిజెపికి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు వేసినట్టేనని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. మొత్తానికి అయితే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఎదగడం అన్నది ఇప్పట్లో జరిగే పని మాత్రం కాదు.

## దళిత గిరిజన మైనార్టీలపై దాడులు చేస్తే ఉద్యమిస్తాం సిపిఐ పార్టీ



**గుత్తి - సూర్య వాస్తవం, నవంబర్ 18:** గుత్తి తాహసిల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పా ర్టీ ఆధ్వర్యంలో దళిత గిరిజన మై నార్టీలపై దాడులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయం జరగాలంటే దేశవ్యాప్తంగా కులగణన,జనాభాల గణాంకాల ఆధారంగా రాజకీయ రిజర్వేషన్లు అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలవారు రక్షించుకుంటూ రాజకీయంగా ఎదగాలంటూ వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో దళిత గిరిజన మైనార్టీలపై దాడులు జరిగితే భారత కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా ఉద్యమిస్తుందని వారు హెచ్చరిస్తూ డిప్యూటీ తాహసి సిల్దార్ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, మండల కార్యదర్శి జి.రామదాస్, మండల సహాయ కార్యదర్శిలు నరసింహయ్య, వెంకట్రాముడు, పట్టణ సహాయ కార్య దర్శిలు నజీర్, మహమ్మద్, ఏఐటి సిఐటో వర్కర్స్ యూనియన్ నాయకులు రజాక్, సూరి, నగదాని రామంజి, సీనియర్ నాయకులు రామకృష్ణ, టి.భాష, గోపాల్, గంపన్న, బెస్త శివకుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థిని వేధించిన నిందితుడికి మూడేళ్లు జైలు

**- పెళ్లి ప్రలోభం, రహస్య ఫోటోలు, బెదిరింపులు నిరూపితం**

**- పీఓసీఎస్ఓ కోర్టులో నిందితుడిపై కఠిన శిక్ష**

**నాయుడుపేట - సూర్యా వాస్తవం, నవంబర్ 18:** విద్యార్థినిని మోసపూరితంగా ప్రేమ పేరుతో వేధించిన వ్యక్తికి నాయుడుపేట పీఓసీఎస్ఓ ప్రత్యేక కోర్టు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది. వివరాల్లోకి వెళ్తే వేమగుంటపాలెం గ్రామానికి చెందిన బల్లి మల్లికార్జున అనే వ్యక్తి ఓ విద్యార్థినిని "పెళ్లి చేస్తాను" అని నమ్మబలికి ఆటోలో తీసుకెళ్లి, ఆమె అనుమతి లేకుండా ముద్దుపెట్టడమే కాకుండా రహస్యంగా ఫోటోలు తీసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. అనంతరం ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టేస్తానని బెదిరించి వేధింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ ఫిర్యాదు ఆధారంగా ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి విచారణ పూర్తి చేశారు. మంగళవారం పీఓసీఎస్ఓ కోర్టులో సాక్ష్యాలు, వాంగ్మూలాలు పరిశీలించిన న్యాయమూర్తి, నిందితుడు మల్లికార్జున దోషిగా తేలాడని ప్రకటిస్తూ మూడు సంవత్సరాల జైలు శిక్షను విధించారు. మహిళల, బాలికలపై ఇలాంటి క్రమరాహిత్య చర్యలకు చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని పోలీసులు తెలిపారు.

## ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పూర్తిగా కూలిన కల్వర్టు

**- నెల్లూరు - రాజంపేట రాకపోకలు బంద్**

**- పొదలకూరు రాపూరు రహదారిలో డేగపూడి రాజుపాలెం వద్ద కూలిన కల్వర్ట్**



**పొదలకూరు - సూర్య వాస్తవం, నవంబర్ 18:** మండలంలోని డేగపూడి రాజుపాలెం వద్ద కల్వర్టు మంగళవారం సాయంత్రం కూలింది. మొంథా తుఫాన్ సమయంలోనే ఈ కల్వర్టు దెబ్బతినడంతో స్థానికులతో కలిసి ఆర్, బీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. కానీ సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు ఆ కల్వర్టు పూర్తిస్థాయిలో దెబ్బతిని కూలిపోయింది. దీంతో నెల్లూరు - రాజంపేట ప్రధాన రహదారి అయిన ఇక్కడ రాకపోకలు స్తంభించాయి. ఈ మార్గంలో రోజూ వందలాది వాహనాలు ప్రయాణిస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలోనే సామాజిక మాధ్యమాల్లో ఈ సమస్యపై పలుమార్లు ప్రస్తావించినప్పటికీ సంబంధిత శాఖలు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు, పొదలకూరు నుంచి రాపూర్ మీదగా వాహనాలు వెళ్లాలంటే ఈ ప్రధాన రహదారి గుండానే వెళ్లాల్సి వస్తుంది. దీంతో పలువురు ప్రయాణికులు అవస్థలు పడ్డారు. స్కూల్స్, కాలేజీ పిల్లలు కూడా ఈ మార్గంలో వారి వాహనాల్లో వెళ్ళే లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొంథా తుఫాన్ సమయంలో యుద్ధ ప్రాతిపదికన ఈ కల్వర్టును పూర్తి చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం, ప్రత్యామ్నాయ మార్గం కూడా వేయకపోవడంపై ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల నుంచి ఈ సమస్య ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లే అవకాశం లేక విద్యార్థులు, ప్రజలు, ఈ ప్రాంతవాసులు అవస్థలు పడుతున్నారు. ఆర్అండ్బీ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని కోరుతున్నారు. ముందే దృష్టి పెట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు అని గ్రామస్తులు మండిపడుతున్నారు.



## ఉత్తమ జాతీయ జలశక్తి పురస్కారాన్ని అందుకున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

- 06 వ జాతీయ జలశక్తి పురస్కారాలలో అన్నమయ్య జిల్లాకు జాతీయస్థాయిలో ఉత్తమ జలశక్తి అవార్డు
- జాతీయస్థాయిలో ప్రథమ స్థానం పొందిన దుబ్బిగానిపల్లి గ్రామపంచాయతీ





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 18:** ఉత్తమ జాతీయ జలశక్తి పురస్కారాన్ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అందుకున్నారు. ఈ పురస్కారాన్ని భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఆయన అందుకున్నారు. జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని
జలవనరులు నదుల అభివృద్ధి తదితర అంశాలలో 2024 సంవత్సరానికి గాను 06 వ జాతీయ జలశక్తి అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నీటిని సంరక్షించడం నీటిని సమర్థవంతంగా నిర్వహించడం నీటి ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ఉత్తమ నీటి వినియోగ పద్ధతులను అవలంబించడం తదితర కార్యక్రమాలు చేపట్టిన గ్రామపంచాయతీ జిల్లా, రాష్ట్రాలకు ఈ పురస్కారాలు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాకు జాతీయస్థాయిలో ఉత్తమ జలశక్తి అవార్డు లభించింది. జాతీయ స్థాయిలో దుబ్బిగానిపల్లి గ్రామపంచాయతీకి ప్రథమ స్థానం లభించింది. ఈ నెల 18 న మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ పురస్కారం లభించడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్గా మరింత బాధ్యతను పెంచిందన్నారు. మదనపల్లి మండలం కొత్తవారిపల్లె పంచాయితీ దుబ్బిగానిపల్లి గ్రామంలో సుమారు 75 లక్షల రూపాయలతో
వాటర్షెడ్ పనులు నిర్వహించారు. 2024 డిసెంబర్లో కేంద్ర జల శక్తి బృందం సభ్యులు ఈ వాటర్షెడ్ పనులను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు ఈ వాటర్ షెడ్ లో నిలువ అయ్యి భూగర్భ జలాలు పెరిగి సత్ఫలితాలను ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో పిడి డ్వామా మద్దిలేటి పాల్గొన్నారు.

## టిఎంఆర్ గ్రూప్ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు

- ఆపదలలో ఉన్న వారిని ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి
- తండ్రికి మించిన తనయుడుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటున్న మంచి మనిషి.
- పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనసును గెలుచుకునే వ్యక్తి
- కోపం ఎరుగడు కలుపుకొని పోయే మనసు గల మంచి మనిషి
- తన యొక్క సహాయ సహకారాలతో ఎందరికో మంచి బాట కల్పించిన మంచి మనిషి
- తంబిరెడ్డి మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు



**నాయుడుపేట - సూర్య వాస్తవం, నవంబర్ 18:** నాయుడుపేట మాజీ ఏఎంసి చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి పెద్ద కుమారుడు. పరిచయం చేయవలసిన అవసరం లేని వ్యక్తిగా తనకు తాను ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఎందరికో జీవన ఉపాధి కల్పిస్తూ తన తో పాటు తనను నమ్ముకున్న వారిని ఆదుకునే మనసున్న మహారాజుకి పుట్టినరోజు సందర్భంగా వైసిపి సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తోపాటు వైసిపి నేతలు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిచే శుభాకాంక్షలు అందుకునే మనసున్న మనిషి ఎంత ఎదిగిన ఒదిగి ఉండటం ఆయనను చూసి నేర్చుకోవాలా అనే లా అందరితో మమేకమై జీవన శైలి సాగిస్తున్న గర్వం లేని గొప్ప మనిషి అని చెప్పుకోవడంలో రథోశక్తి కాదు. చిన్న పెద్ద పేద అనే తేడా లేకుండా అందరి బొజ్జముపై చేయవేసి సొంత మనిషిలా పలకరించి ఆప్యాయతగా అందరితో నడిచే మంచి మనిషికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరెన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని అలాగే టిఎంఆర్ గ్రూప్ అంచలంచలుగా అన్ని రాష్ట్రాలలో అభివృద్ధి చెందేలా ఆ భగవంతుడు దీవించాలని మనసారా కోరుకుంటున్నా ఆయన అభిమానులు తెలిపారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంతో సమీక్ష

**● కమిషనర్ నందన్**



**నెల్లూరు - సూర్య వాస్తవం, నవంబర్ 18:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వారాంతకు సమీక్షా సమావేశంలో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా పబ్లిక్ సర్వీసెస్ రిక్వెస్టు నిర్దేశించిన సమయం లోపల పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు.ఇంకా రెండవ అర్థ సంవత్సరం ముగింపు వంద రోజులు మాత్రమే ఉన్నదని కావున రోజు కోటి రూపాయలు రెవిన్యూ కలెక్షన్లు వచ్చేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. రెవెన్యూ సిబ్బంది అందరూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు పూర్తి చర్యలు చేపట్టవలసినదిగా ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ప్రతి కార్యదర్శి వారి వారి సచివాలయ పరిధిలో రోజు 20 నుంచి 30 మంది బకాయిదారులను గుర్తించి పన్నులు రాబట్టేందుకు తగిన చర్యలు తీసుకోవలసినగా సూచించారు.అలాగే ప్రతి రెవెన్యూ సిబ్బంది తర్వాతి రోజు రెవెన్యూ వసూళ్ల కొరకు ప్రణాళికను సిద్ధం చేసుకుని రెవెన్యూ వసూళ్లకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించ వలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసు బాబు, రెవిన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854